ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -97 పేజీలు - 08 వెల - 06/-

శుక్రవారం 18 జులై 2025


# రాయలసీమకు నీరివ్వడమే లక్ష్యం





## మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల చేసిన సిఎం చంద్రబాబు

- హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు
- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు



కర్నూలు,జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) : రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు.

మిగతా 2లో



# నాటో ద్వంద్వ ప్రమాణాలు

2లో

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

# 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపీబీ సమావేశం
- హాజరైన లోకేశ్, అచ్చెన్నాయుడు, కేశవ్, టీజీ భరత్, అనగాని తదితరులు
- రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం
- మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు

అమరావతి,జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) : రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. గురువారం నాడు సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



మిగతా 2లో




2లో

# బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ

- అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో?: షర్మిల
- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో షర్మిల విమర్శలు
- బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ అని వ్యాఖ్యలు
- అర్థంపర్థంలేని ప్రాజెక్టులు కడతామంటే చూస్తూ ఊరుకోబోమని వెల్లడి

## 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

- టీడీపీ నుంచి 53, జనసేన నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురికి చాన్స్
- సామాజిక సమీకరణాలు అనుసరించి కూటమి సర్కారు నిర్ణయం



2లో

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం : మంత్రి నాదెండ్ల

- కానూరులో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ సమావేశం
- ధాన్యం సేకరణ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందని వెల్లడి
- కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందని వివరణ



2లో

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మిడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది



2లో

# బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ

అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికిరాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు.
"బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. వైఎస్సార్ కొడుకై ఉండి 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగన్ గారిదే. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలను తాకట్టు పెట్టి... ఇప్పుడు ఎత్తు పెంచాలని మాట్లాడుతున్న మాటలు బీద ఏడుపులు తప్ప మరోటి కాదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చివరి రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకోవడం రాష్ట్ర హక్కు... ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ పెండింగ్ ప్రాజెక్టులకు పక్కన పెట్టి, మీ స్వార్థ ప్రయోజనాల కోసం అర్థం పర్థం లేని ప్రాజెక్టులు కడతాం అంటే చూస్తూ ఊరుకొనేది లేదు. వెంటనే బనకచర్ల ప్రయత్నాలు ఆపండి. ముందు పోలవరం సంగతి తేల్చండి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగేలా చూడండి. పెండింగ్ లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయండి" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

**● నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన**

న్యూఢిల్లీ,అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు**మిగతాది 2లో...**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు.కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది

# 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

**(మొదటి పేజీ తరువాయి)**
అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, కె.అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె.విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. పరిశ్రమలు-వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు. భూములు కేటాయించిన ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలు వచ్చేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ కూడా వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్నారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువ మంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఆతిథ్య రంగంలో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. మరో వైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంత మందికి ఉద్యోగాలను కల్పించామో వివరాలు తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం: మంత్రి నాదెండ్ల

అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం, కేంద్రానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ (విరిగిన) బియ్యంతో సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సిద్ధం కావాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.ఈరోజు విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించడం ద్వారా పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు హర్యానా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 10 శాతం బ్రోకెన్ రైస్‌ను సేకరించేందుకు లక్ష్యాలు ఇచ్చారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రం నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ రైస్ తో కేంద్రానికి సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు వారి సంసిద్ధతను స్పష్టమైన ప్రతిపాదనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి బియ్యం అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైస్ మిల్లర్లకు పిలుపునిచ్చారు. సంబంధిత రైస్ మిల్లర్లు కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, సరఫరా చేయాల్సిన %జవీ=% బియ్యంలో బ్రోకెన్ శాతం 10 శాతం మించకుండా చూసుకోవాలన్నారు. నిబంధనల మేరకు రైస్ మిల్లులు అవసరమైన టెస్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, ఇచ్చిన గడువులోగా సరఫరా చేయాలని ఆయన సూచించారు.నాణ్యమైన బియ్యాన్ని కేంద్రానికి సమయానికి అందించడం వల్ల రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెట్టేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండీ మానవీర్ జిలానీ ఐఏఎస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) నియామకాలపై కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్‌లను ఖరారు చేసింది. ఈ నియామకాల్లో టీడీపీ నుంచి 53 మంది, జనసేన పార్టీ నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురు చైర్మన్‌లుగా అవకాశం పొందారు.ఈ 66 చైర్మన్ పదవుల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. బీసీ సామాజిక వర్గాల నుంచి 17 మంది, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురు చైర్మన్‌లుగా నియమితులయ్యారు. ఈ నియామకాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు, స్థానిక నాయకత్వానికి అవకాశం కల్పించే లక్ష్యంతో జరిగాయి.ఈ చైర్మన్‌ల నియామకం ద్వారా వ్యవసాయ రంగంలో సమర్థవంతమైన నిర్వహణ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.

# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

న్యూఢిల్లీ,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు.

# రాయలసీమకు నీరివ్వడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది.
శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు-నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు




తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీ-న్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు- చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు-, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.



# హద్దుమీరుతున్న నేతల

# రాజకీయ భాష !



అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తున్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు.

ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

# గతేడాది కూడా ఇద్దరు సిఎంల భేటీతో ఒరిగిందేమిటి

**బడాయి తప్ప పోలవరం,బనకచర్లపై చర్చలేవీ**

**చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**



అమరావతి,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** ఢిల్లీలో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని చెప్పారు.. కొన్ని నిర్ణయాలు వస్తాయని అందరూ ఎదురు చూశారు.. కానీ ఈ సమావేశంలో అసలు ఏ ధమైన చర్చ జరగలేదు అని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సీఎంల సమావేశంలో బనకచర్లపై అసలు ప్రస్తావనే లేదు.. వాళ్ళ పత్రికల్లోనే ఏపీలో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా వచ్చింది.. చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడి బయటకు వచ్చాక ఉభయ రాష్ట్రాలు నాకు సమానమే అని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.. ఇరిగేషన్ మంత్రి రామానాయుడు కార్యాచరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు.. వాళ్ళ మాటలు వింటుంటే సీఎం చంద్రబాబు మోసపు మాటలు చెబుతున్నారని అనకతప్పదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది 7- 7- 24న ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు.. విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అయ్యామన్నారు.. త్వరలో కమిటీ- వేసి తేల్చేస్తామన్నారు.. ఇప్పటికి ఏడాది దాటింది.. మీరు సాధించింది ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇక, నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామల చేద్దామన్న ఆలోచన చంద్రబాబు లేదని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులు తప్ప మీరు చేసిందేమీ లేదు.. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకు వెళ్లాంటే 42 లెవెల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది.. ఇవాళ దాన్ని 41.15 కే చంద్రబాబు అంగీకరించారు.. ఇప్పుడు పోలవరం, బనకచర్లకి 42 నుంచి నీళ్లు ఎలా తీసుకువెళతారు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2027 వరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.. అక్కడ పనులు మాత్రం ముందుకు వెళ్ళడం లేదు.. డయాఫ్రమ్ వాల్ చాలా ప్రధానమైంది.. 0.65 వెడల్పుతో

వేయాల్సిన డయాఫ్రమ్ వాల్ 0.9 వెడల్పు లో వేస్తున్నారు.. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రవర్తన సరినది కాదు.. ఆయనకు పోలవరం మీద అసలు ఇం-ట్రెస్ట్ లేదు.. ఆయన దృష్టి మొత్తం మొబలైజేషన్ ఫండ్ మీదే ఉందని మాజీ మంత్రి రాంబాబు ఆరోపించారు. ఎల్లో మీడియా, చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. పోలవరం, బనకచర్ల మీదనే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశమంటూ ఎల్లో మీడియా చాలా రోజులుగా హడావుడి చేశాయి.. తీరా చూస్తే అసలు దీనిమీద చర్చే జరగలేదని అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయాలని ఇలాంటి పనులు చేస్తున్నారు చంద్రబాబూ? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు శాలువాలు కప్పి బయటకు వచ్చారు. రెండు రాష్ట్రాలూ నాకు సమానమంటూ బడాయి మాటలు చెప్పి వచ్చేశారు. మంత్రి రామానాయుడు మాత్రం కమిటీ- వేస్తున్నట్టు- చెప్పి మళ్లీ మోసం చేయాలని చూశారు. విభజన సమస్యల పరిష్కారం కోసం అంటూ గతంలో ఇద్దరు సీఎంలు కలిశారు. ఆ రోజు కూడా తెగ బడాయి మాటలు చెప్పారు. తీరా చూస్తే ఏమీ జరగలేదు.

# కూటమిపై బురదజల్లడమే జగన్ పని

**గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు -జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత**



విజయవాడ,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకుతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

# బీహార్‌లో నితీష్ ఉచిత వల

**125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్**



పాట్నా, **,జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లను ఏర్పాటు- చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ-ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు-ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷-లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు-వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు-లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ- సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

# లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

**అందుకే ఎదురుదాడి విమర్శలు -మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి**



నెల్లూరు,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహారిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైళ్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

# సమన్వయంతో పరిష్కరించండి

**-ఎంపీడీవో కార్యాలయంలో వెనిగండ్ల సమీక్ష**



**గుడివాడ, జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** గుడివాడ రూరల్ మండల పరిధిలోని అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాలవారీగా సమస్యల పరిష్కారానికి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. సంక్షేమ ఫలాలను అందించడంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలని వెనిగండ్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో విష్ణుప్రసాద్, మండల తహసీల్దార్ కిరణ్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, టీడీపీ నేతలు చేకూరు జగన్మోహనరావు, గోకవరపు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్టణంలో ఉద్రిక్తత

**టిడిపి,వైకాపానేతల బాహాబాహీ**

మచిలీపట్టణం,**జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో.. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, శ్రేణులు నిరసనలకు పిలుపునిచ్చారు. పేర్ని నాని వ్యాఖ్యలను నిరసిస్తూ నిన్న ఆయన నివాసానికి సమీపంలో తెలుగు దేశం పార్టీ మహిళ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో చీపుళ్లతో పేర్ని కిట్టు-ను కొట్టారు. ఇక, నిన్న టీ-డీపీ ఆందోళనకు నిరసనగా నేడు వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర నివాసరం దగ్గర నిరసన చేపట్టారు. మంత్రి ఇంటి దగ్గర కొల్లు చిత్రపటాన్ని వైసీపీ మహిళ విభాగం నేతలు చీపుళ్లతో కొట్టారు. దీనికి కౌంటర్ గా వైసీపీ నిరసనపై టీ-డీపీ మహిళా నేతలు రామానాయుడు పేట సెంటర్లో పేర్ని నాని దిష్టిబొమ్మ తగలబెట్టారు. దీంతో మచిలీపట్నంలో రాజకీయం వేడెక్కింది. పేర్ని నాని ఇంటి దగ్గర పోలీసులను భారీగా ఏర్పాటు- చేశారు.

# కుల దురంకారముతోనే కారంచేడు దారుణ హత్యలు

## కారంచేడు నెత్తుటి గాయానికి నలభై ఏళ్ళు .. సాకే హరి







**అనంతపురం, క్రైమ్, జులై 17 (రిపబ్లిక్ న్యూస్ )**
కుల దురంకారముతోనే కారంచేడు దళితులను ఊచకోత కోశారని మానని గాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేమంటూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి పేర్కొన్నారు.గురువారం ఉరవకొండ పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు కారంచేడు మృత వీరులకు జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాకే హరి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ.. 1985 జూలై 17న ప్రకాశం జిల్లా చీరాల సమీపంలోని కారంచేడు గ్రామంలో అగ్ర కులస్తులు 7మంది మాదిగలను ఊచకోత కోసి నిర్దాక్షిణ్యంగా చంపివేశారన్నారు.దారుణ హత్యలను దేశవ్యాప్తంగా ఆందోళన,నిరసన జ్వాలలతో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారన్నారు.దళితులకు చెందిన మంచినీళ్ళ బావి దగ్గర అగ్రకులస్తుడు బర్రెను కడిగి నీళ్లను అపరిశుభ్రం చేస్తున్నారని దళిత మహిళ అడిగినందుకు ఓర్చుకోలేని అగ్ర కులస్తులు మూకుమ్మడిగా మాదిగ వాడపై కత్తులు,బరిసెలు,కొడవళ్ళ,గొడ్డలతో దాడి చేసి బీభత్సం సృష్టించి నరమేధం సృష్టించారన్నారు. నరమేధానికి నలభై ఏళ్ళు నిండాయని నెత్తుటి గాయం ఎప్పటికీ మాయనదని దళిత మృతవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వేచ్ఛ,సమానత్వ హక్కులను కాపాడుకోవడానికి ముందుకు పోతామన్నారు.మొహరం పండుగ వేడుకల్లో అనేక చోట్ల దాడులు దౌర్జన్యాలు జరిగినా కేసులు కూడా నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. సాకే హరి తో పాటు మృతవీరులకు ఘన నివాళులర్పించిన వారిలో సీపీఐ చనరాయుడు.ఏమ్మార్పిస్ రాయంపల్లి సోము.రాజ శేఖర్.వెలి గొండ ఓబన్న.పాల్తూరు ఆనంద్ రాజు.బండారు సురేష్ బాబు.లత్త వరం చంద్ర శేఖర్.మోపిడి వన్నూరు స్వామి.యల్లప్ప.చాబాల అశోక్.భార్గవ్. పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# బిగ్ టీవీ రిపోర్టర్ ఇషాక్ ను పరమార్శ

## వైద్యం ఖర్చు మొత్తం నేనే బరిస్తా .. ఎమ్మెల్యే అమిలినేని



**అనంతపురం, కళ్యాణదుర్గం, జులై 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
కళ్యాణదుర్గం బిగ్ టీవీ రిపోర్టర్ ఇషాక్ బుధవారం అధిక రక్తపోటు కారణంగా అనారోగ్యానికి గురికావడంతో స్థానిక మీడియా మిత్రులు హుటాహుటిన చికిత్స నిమిత్తం కోసంఅనంతపురంలోని తిరుమల హాస్పిటల్ లో చేర్పించారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రాత్రి తన వ్యక్తిగత కార్యదర్శిని పంపి అత్యవసర వైద్య సేవలు అందేలా చూడాలని పంపారు. గురువారం ఆసుపత్రికి వెళ్లి ఇషాక్ ను స్వయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పరామర్శించారు.ఆయన వైద్యం కోసం అయ్యే ఖర్చు మొత్తం తానే బరిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు అధైర్య పడొద్దు అండగా ఉంటానని తెలిపారు. అనంతరం వైద్యులతో మాట్లాడి ఇషాక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచించారు. అనారోగ్యానికి గురైన బిగ్ టీవీ రిపోర్టర్ ను పరామర్శించిన వారిలో ఎమ్మెల్యే అమిలినేని తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం, కల్చరల్ జులై 17 ( రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలోని ఎంపీ కార్యాలయంలో గురువారం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జిల్లాలోని వివిధ గ్రామాలు, మండలాల్లో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు సకల వనజ, జోగి జయమ్మ, ఎన్.మహమ్మద్ గౌస్, తలారి మణికంఠ, కీర్తిశేషులు బేధడాలా నారాయణ రెడ్డి (బి.శ్రీరామ్ రెడ్డి), ఎక్కలూరి మమతకి ముఖ్యమంత్రి సహాయనిధి కింద 10,06,316 రూపాయలకు సంబంధించిన చెక్కలను ఎంపీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక, అనేక రకాలుగా మానసికంగా, ఆర్థికపరంగా ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహాయం అందిస్తానని చెప్పి, ఈరోజు క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశామని తెలిపారు. మాకు మరియు మా కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వానికి, పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేడు డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

### రూ.12.217కోట్లతో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపుకు శ్రీకారం

### 7 డివిజన్లలో డ్రైనేజీ,రోడ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న దగ్గుపాటి



**అనంతపురం, కార్పొరేషన్, జులై 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు.

# యువకులకు నామినేట్ పదవుల్లో అవకాశం కల్పించండి



**ఓర్వకల్లు ప్రజలది ,జులై 17,(రిపబ్లిక్ న్యూస్)**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరిన గుట్టపాడు టిడిపి యువ నాయకుడు శ్రీరాములు, రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామం ,బి శ్రీరాములు, రాయలసీమను అభివృద్ధి యువజన జేఏసీ చైర్మన్ బి శ్రీరాములు, యువతకు పార్టీలో మరియు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరారు రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జేఏసీ చైర్మన్, తెలుగు యువత నాయకులు బి శ్రీరాములు విజ్ఞప్తి చేశారు, గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జీ మండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయ సూర్య ఆధ్వర్యంలో కలిశారు, ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని అన్నారు, కరువు రాయలసీమ కు హంద్రీ కాల్వన ద్వారా నీరు విడుదల చేశారు చాలా సంతోషము అన్నారు, ఓర్వకల్లు ను పారిశ్రామిక హబ్ గుర్తించి పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించారు అని అన్నారు తెలుగుదేశం పార్టీలో యువతకు మంచి భవిష్యత్ కల్పించాలని శ్రీరాములు కోరారు

# గత వైసిపి పాలకులు రాజధాని, పోలవరం నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారు

## చంద్రబాబాబే ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు

### త్వరలో రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ డబ్బులు - ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్య సాయి, ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :**
గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండలం మిట్టపల్లి పంచాయతీలోనీ వణుకువారిపల్లిలో ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. మిట్టపల్లి పంచాయతీ వణుకు వారిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలిపారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమార్తవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా 7000 రూపాయలు రైతు ఖాతాలో అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్నాయన్నారు. సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేసి అందులో మంచి,చెడు లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. 2019 నుంచి 2004 కొనసాగిన వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక చీకటి పాలన సాగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే నా ఆశయం అన్నారు. చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను వారికి ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. వణుకు వారి పల్లి లో వైసీపీ సర్పంచ్ నిర్వాకంతో గ్రామంలో కనీసం త్రాగడానికి నీళ్లు కూడా అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి పలువురు మహిళలు తీసుకొచ్చారు. తప్పకుండా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అక్కడే ఉన్న ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే నీటి పరిష్కారానికి ఆదేశాలు ఇచ్చారు. ఓడి చెరువు మండలంలో 108 సర్వీసు సకాలంలో ప్రజలకు సేవలు అందించడం లేదని , 108 వాహన సిబ్బంది నిర్వాహకం వల్ల తన కుమారుడు ముబారక్ ప్రాణపాయస్థితికి చేరుకున్నారని ఇనగలూరు చెందిన మౌలాసాబ్ ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. తప్పకుండా ఈ విషయంపై జిల్లా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందుకు బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర , తుమ్మల మహబూబ్ బాషా ,బోయపల్లి శివారెడ్డి , రాజారెడ్డి , గంటా శ్రీనివాసులు ,సుధాకర్ , ఆరిఫ్ ఖాన్ ,కుమార్ రాయల్, నాగరాజు , సుభాషిని ,నాగవేణి ,మస్తానమ్మ ,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## నందిగామలో ఆషాడ మాస సారె కార్యక్రమంలో

# ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని సీఎం రోడ్డు భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాడ మాస సారె కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి ద్వారా నిర్వహించబడే ఈ కార్యక్రమం, భగవాన్ సత్యసాయి బాబా బోధనలైన "లవ్ ఆల్, సర్వ్ ఆల్" (అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి) సూత్రాన్ని పాటిస్తూ, సమాజ సేవ ఆధ్యాత్మిక సాధనను ప్రోత్సహిస్తుంది. ఆషాడ మాస సారె కార్యక్రమం సందర్భంగా, సమితి సభ్యులు నందిగామలోని అవసరమైన వారికి సారెలు, ఇతర అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి,




సమితి సభ్యుల సేవా తత్పరతను ప్రశంసించారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, " సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకొస్తున్నాయి. పేదలకు, అవసరమైన వారికి సహాయం చేయడం అనేది గొప్ప ఆధ్యాత్మిక సాధన. ఈ సేవా కార్యక్రమాలు మనందరినీ ప్రేమ, కరుణ, సేవా దృక్పథంతో జీవించేలా ప్రేరేపిస్తాయి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి



సభ్యులతో పాటు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సత్యసాయి సేవా సమితి యొక్క ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ఆధ్యాత్మికత సేవా భావనను మరింత బలపరిచింది. ఈ కార్యక్రమం సమితి సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రజల సమన్వయంతో విజయవంతం గా జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూలై 17 (రిపబ్లిక్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తమ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నాయకుల సమక్షంలో సీఎం సహాయ నిధి చెక్కులను 25 మంది లబ్ధిదారులకు 9,88,028 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధత కు నిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడు తుంది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడు తూ, "ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం వంటిది. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని అన్నారు.

## ఉన్నత కెరీర్ దిశగా ఇష్టపడి చదవండి

- ఐఐటీ, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకులకు కృషి చేయండి
- ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి
- గురుకుల విద్యార్థులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
గురుకులం విద్యార్థులు జీవితం లో ఉన్నతంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని.వీటిని సద్వినియోగం చేసుకొని, ఇష్టపడి చదివి ఐఐటీ, నీట్ పరీక్షలో మంచి ర్యాంకులు సాధించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జి.కొండూరు మండలం, కుంటముక్కల డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ను కలెక్టర్ లక్ష్మీశ గురువారం ఉదయం ఆకస్మికంగా సందర్శిం చారు. గురుకులం పరిసరాలతో పాటు తరగతి గదులు, కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ తది తరాలను పరిశీలించారు. జేఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధ మవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కొద్ది రోజుల్లోనే పోటీ పరీక్షల సబ్జెక్టు నిపుణులు కూడా అందుబాటులోకి వస్తారని, బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యతో కెరీర్ పరంగా ఉన్నత స్థానాలను అందుకోవచ్చన్నారు. విద్యతో పాటు భోజనం, వసతి తదితరాల పరంగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రాజీలేకుండా ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో స్పష్టమైన లక్ష్యాల ను నిర్దేశించుకొని వాటి సాధన కు ప్రణాళిక ప్రకారం ప్రయత్నిం చాలని. తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశా లలు, గురుకులాల్లో చదువుకు నే ఎందరో మంచి స్థానాలకు వెళ్లారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలన్నారు. గురుకులం పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రం గా ఉండేలా చూసుకోవాలని, విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్చుకునేలా చొరవచూపాలని గురుకులం సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట గురుకులం వైస్ ప్రిన్సిపల్ ఎన్.సుభాషిణి, సిబ్బంది ఉన్నారు.

## (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా సుఖవాసి శ్రీహరికి బాధ్యతలు





**ఎన్టీఆర్ జిల్లా మైలవరం ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో సోదరులు"జి.కొండూరు మండలం కుంట ముక్కల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సుఖవాసి శ్రీహరి మొదటి నుండి పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ బలోపేతానికి కారణమైన గొప్ప దయగల నాయకుడు, ఆపదలో ఉన్న వారికి తన వంతు సాయం చేస్తూ పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న వ్యక్తి, మైలవరం నియోజకవర్గం మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పార్టీలో శ్రీహరి పనితీరును గుర్తించి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఏ.సి.ఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్ గా సుఖవాసి శ్రీహరికి బాధ్యతలు అప్పగించడం ఆనందదాయకం ఈ సందర్భం గా ఆయన మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

## బాబు సూరిటీ-మోసం గ్యారంటీ నందిగామ పట్టణ విస్తృతస్థాయి సమావేశం

**పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు**

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం లోకి వచ్చేందుకు అమలు సాధ్యం కానీ హామీలివటం అధికారం లోకి వచ్చిన తరువాత విస్మ రించటం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరాలను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. ముఖ్యంగా పట్టణంలోని 20 వార్డుల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. కూటమి ని నమ్మి మోసపోయిన ప్రజలు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల పూర్తిగా మోస పోయారని జగన్మోహన్ రావు తెలిపారు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేక పోయినా సుపరిపాలన – తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాల ను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక పథకాన్ని కూడా సమర్థవంతం గా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ%శీ% మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షరుతులు విధించి అనర్హులం టూ లబ్దిదారులను కుదిస్తుందని తెలిపారు. వారి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అవగాహన తో పాటు ప్రజలతో సంబంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమమే సుపరిపాలనలో తొలి అడుగు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని 9వ వార్డు ముక్కపాటి కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, స్థానిక ప్రజలతో సమావేశమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమీపంలోకి తీసుకెళ్లడం, పారదర్శకమైన పరిపాలనను అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక ప్రజల సమస్యల ను ఆలకించి, వారి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న



చర్యల ను వివరించారు.
తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. నందిగామ నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాము. సుపరిపాలన ద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాము," అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక కూటమి నాయకులు, అధికారు లు పాల్గొన్నారు. ముక్కపాటి కాలనీ నివాసులు ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం పొందారు. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేసిందని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలి

### మార్కెటింగ్ శాఖ నిర్దేశించిన ధరలు అమలయ్యేలా చర్యలు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించం. ఎస్టేట్ అధికారులకు దశ, దిశ నిర్దేశించిన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా. రైతు బజార్లలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయడంతో పాటు, వినియోగ దారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా అధికారులను ఆదేశించారు.నగరంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో గురువారం మార్కెటింగ్, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ప్రత్యేక సమావే శాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన పంటను నేరుగా వినియోగదా రులకు రైతు బజార్ల ద్వారా అమ్మకాలు నిర్వహించి రైతులు, వినియోగదారులకు మేలు జరిగేలా రైతు బజార్ల వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నా రు. అర్బన్ లో తొమ్మిది, రూరల్ లో ఆరు మొత్తంగా 15 రైతు బజార్ల ద్వారా వినియోగదారు లకు తక్కువ ధరకే కూరగాయ లు, నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచామన్నా రు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల నిషేధాన్ని రైతు బజార్లలో కచ్చితంగా అమలు చేయాల న్నారు. వ్యాపారాలు నిర్వహించే రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తప్పనిస రిగా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలన్నారు. వినియోగదా రులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.రైతు బజార్లో దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే సహించేది లేదన్నా రు. ఉదయం ఆరు గంటలకే అన్ని రైతు బజార్లలో ఎస్టేట్ అధికారులు విధులలో ఉండి ధరల పట్టికను సిద్ధంగా ఉంచా లన్నారు. మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలకే రైతు బజార్లలో అమ్మకాలు నిర్వహిం చేలా ఎస్టేట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.




వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ శానిటేషన్ ను మెరుగుపరచాలన్నారు. రైతు బజార్ల ప్రక్షాళనకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విధులలో అలసత్వం వహించిన, ఫిర్యాదులు వచ్చిన సహించేది లేదని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఎస్టేట్ అధికారులను హెచ్చరించారు. సమావేశంలో మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు బి. రాజబాబు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు ఉన్నారు.

## ఈ నెల 19న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

- ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొందిద్దాం థీమ్‌తో ప్రత్యేక కార్యక్రమాలు
- దుష్పరిణామాలు, ప్రత్యామ్నాయాలపై ప్రజలను జాగృతం చేయండి
- స్వయం సహాయక సంఘ మహిళలు, విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించండి
- విద్యా సంస్థల్లో ఎకో క్లబ్‌లను క్రియాశీలం చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
ప్లాస్టిక్ వినియోగంతో పర్యా వరణానికి, సకల ప్రాణకోటి మనుగడకు పెను ముప్పు ఉందని. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ కు ఫుల్‌స్టాప్ పెట్టి, ఆహ్లాదకర వాతావరణాన్ని భావితరాలకు వారసత్వంగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఈ మహత్తర లక్ష్య సాధనకు ఈ నెల 19న రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొం దిద్దాం ఇతివృత్తంతో స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.
గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రతో పాటు వివిధ ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. కార్యక్రమాల విజయవంతా నికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సి న చర్యలపై సీఎస్ దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్ తో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్య క్రమాలకు మార్గదర్శకాలకు ఇచ్చిందని, ఇందులో భాగంగా ఈ నెల ఎండింగ్



ప్లాస్టిక్ పొల్యూ షన్ థీమ్‌తో కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. మెల్లమెల్లగా మన జీవితాలు ప్లాస్టిక్ ఉచ్చులో చిక్కుకున్నాయని. ఇప్పుడు మేలుకోకుంటే మరి కోలుకోలేమ ని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమష్టి భాగస్వామ్యం తో ప్లాస్టిక్ కాలుష్యాన్ని సమాజం నుంచి దూరం చేద్దామ ని పిలుపునిచ్చారు. ర్యాలీలు, సమావేశాలు, కరపత్రాలు, కళా ప్రదర్శనలు, డిజిటల్ కంటెంట్ తదితరాల ద్వారా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల ని, ప్లాస్టిక్ దుష్పరిణామాలు, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలుపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో గ్లాస్ బాటిల్స్, క్లాత్ బ్యాగ్స్, పేపర్ ప్యాకింగ్ వంటివాటిని ప్రోత్సహించాలన్నారు. రైతు బజార్లు, అన్ని రకాల దుకాణా ల్లోనూ పాలిథీన్ సంచులు ఉపయోగించకుండా పటిష్ట పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. విద్యా సంస్థల్లో ఎకో క్లబ్‌లను క్రియాశీలం చేసి ప్లాస్టిక్ రహిత క్యాంపస్‌లుగా తీర్చిదిద్దే లా ప్రోత్సహించాలని, స్వయం సహాయక సంఘాల మహిళల ను కూడా జాగృతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మైలేరి సురేఖ నియామకం.




ఆళ్లగడ్డ **జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** ఆళ్ళగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మైలేరి సురేఖ ను ఎంపిక చేసినట్లుగా కూటమి ప్రభుత్వం సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటనను విడుదల చేసింది. తాజాగా ప్రకటించిన ఏఎంసీ చైర్మన్ పదవుల్లో ఆళ్ళగడ్డ జనసేన తరపున మైలేరి సురేఖ కు దక్కింది. మైలేరి సురేఖ కు పదవి రావడంతో కూటమి నాయకులు , కార్యకర్తలు , బంధువులు , అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

ప్రజా రిపబ్లిక్

శుక్రవారం 18 జులై 2025

## కొడవలి గ్రామ సచివాలయ సిబ్బందికి కూటమి నాయకుల ఆధ్వర్యంలో చిరు సత్కారం





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూలై 17, ( రిపబ్లిక్ న్యూస్)**
పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో ఉన్న సచివాలయం ఉద్యోగస్తులు బదిలీ కారణంగా వేరే చోటకి వెళ్తున్న సందర్భంగా వారికి పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ బీసీ నాయకులు నక్క బద్రి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,కొడవలి గ్రామ సర్పంచ్ బుర్ర నాగరామచంద్ర ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బందికి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బీసీ నాయకులు నక్క బద్రి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క నారాయణమూర్తి,తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్క మురళి,కుక్క కృష్ణ,జనసేన పార్టీ నాయకులు కుక్క నాగశీను,రెడ్నం సూరిబాబు,మచ్చ శీను,మొరుకుర్తి ఏసుబాబు,గ్రామ కూటమి నాయకులు మరియు గ్రామ పెద్దలు,గ్రామ సచివాలయ సిబ్బందికి తదితరులు పాల్గొన్నారు.

### 'ఖేలో ఇండియా' కింద కాకినాడలో

## క్రీడల అభివృద్ధికి సహకరించండి

### కేంద్ర మంత్రి మాండవీయ ను కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ జిల్లా ప్రతినిధి జూలై 17, ( రిపబ్లిక్ న్యూస్)**కాకినాడ పార్లమెంటు పరిధిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా క్రీడలను అభివృద్ధి చేసేందుకు ' ఖేలో ఇండియా ' కింద మౌళిక వసతులు కల్పించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులుతో కలసి కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ ను ప్రత్యేకంగా కలిసి కాకినాడ పార్లమెంట్ పరిధిలో క్రీడ అభివృద్ధిపై చర్చించారు. జిల్లా కేంద్రం కాకినాడ లో గల జిల్లా క్రీడామైదానంలో మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఏడాది ఆంధ్రప్రదేశ్ లో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహించే అవకాశం కల్పించినందుకు కేంద్ర మంత్రి కి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ ద్వారా రాష్ట్రంలో మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ కు మరింత ప్రాముఖ్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆడినెల ప్రారంభోత్సవం సందర్భంగా వల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామినీ పల్లకిలో ఊరేగింపు



**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్) గోవిందప్ప,జూలై 17** శాంతిపురం మండలం కెనమాకులపల్లి గ్రామంలో ఆడి నెల ప్రారంభోత్సవమైందని మొదటి రోజు శ్రీ వల్లి దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని పురవీధులలో గ్రామస్తులు ఊరేగించడం జరిగింది అంగరంగ వైభవంగా పూల పల్లకిని అలంకరించి ఊరేగింపు చేశారు, మహిళా భక్తులు మంగళ హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ,భజన బృందం అద్భుతంగా వాయిద్యాలు వాయించారు ,స్వామిని దర్శించుకున్న ప్రతి మహిళ భక్తులకి శ్రీ కాణిపాకం లడ్డూను ప్రసాదంగా పూజ తట్టలో అందించారు, ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కొలమడుగు కొత్తూరు గ్రామంలో చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బాల గురు శ్రీరాములు అభిషేకం



**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్)జూలై 17**శాంతిపురం మండలం వి కొత్తూరు గ్రామంలో ఆడి నెల ప్రారంభోత్సవమైందని మొదటి బాల గురు శ్రీరాములు అభిషేకం ఘనంగా జరపడం మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో వైభవంగా బాల గురు శ్రీరాములు స్వామిఅలంకరించి భక్తులకు దర్శనం చేశారు, మహిళా భారీ సంఖ్యలోభక్తులు మంగళ హారతులు ఇచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ,భజన బృందం అద్భుతంగా వాయిద్యాలు వాయించారు ,స్వామిని దర్శించుకున్న ప్రతి మహిళ భక్తులకి లడ్డూను ప్రసాదంగా పూజ తట్టలో అందించారు, ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి చిన్నయ్య కుటుంబ సభ్యులు మరి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలు..భవిష్యత్తుకు అంధకారం

### - ఎస్ఐ జగన్ మోహన్ -జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు





**బండి ఆత్మకూరు, జులై 17, (రిపబ్లిక్ న్యూస్): -** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని.. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మీ భవిష్యత్తు అందకారం అవుతుందని ఎస్ఐ జగన్ మోహన్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో మాదక ద్రవ్యాల వినియోగం పై ఆయన ఈగల్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈగల్ టీం ఐజి అకే.రవికృష్ణ ఐపిఎస్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సూచనలతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో ఎస్సై విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగంపై పలు కీలక సూచనలు చేశారు.ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ దశలోనే కొంత మంది విద్యార్థులు సిగరెట్లు త్రాగడం, మందు త్రాగడం, ఫ్యాషన్ గా ఫీల్ అవుతారన్నారు. దీంతో మీ జీవితం అందకారంగా మారడానికి మీరు ఇక్కడి నుంచే పునాది వేసుకున్నట్లనీ ఎస్సై సూచించారు. అక్కడితో ఆగకుండా అది చివరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసగా మారి మీ జీవితం నాశనం అవుతుందనీ హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వాడకంతో ఎంతో మంది విద్యార్థులు వారి జీవితాలు నాశనం చేసుకున్నారని తెలిపారు. అలాంటి వారి గురించి క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థి దశలోనే ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలనీ తెలిపారు. కానీ కొందరు విద్యార్థులు ఇతరులను చూసి మత్తు పదార్థాలు సేవించడం, వాటికి బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకోవడం మనం చూస్తున్నామన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇక్కడే కాకుండా పై చదువులకు వెళ్లిన కూడ మత్తుకు దూరంగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వద్దు బ్రో.. చదువే ముద్దు బ్రో.. అని ప్రతిజ్ఞ చేయించారు.
ఈగల్ సిబ్బంది మాట్లాడుతూ డ్రగ్స్,మాదకద్రవ్యాల గురించిన సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని లేదా వాట్సప్ నెంబర్ 8977781972 కు సమాచారం అందించాలని కోరారు.అలా ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బెస్త వెంకటేష్,శివ లింగం, ఈగల్ టీం సిబ్బంది ప్రసాద్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

### - జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు .

### -ప్రకృతి వ్యవసాయ వ్యవస్థ పై అవగాహన లేక అధిక పెట్టుబడులు పెట్టి భారీగా నష్టపోతున్న రైతాంగం.



**బనగానపల్లె జులై 17( రిపబ్లిక్ న్యూస్) -**
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా, రైతులు ప్రకృతి వ్యవసాయ రంగంలో ప్రభుత్వం నుండి రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలన్న లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేసేలా ప్రకృతి వ్యవసాయ అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలోని బనగానపల్లె మండలంలోని ఎనకండ్ల గ్రామంలో, పండ్లాపురం గ్రామంలో సి. లత, బాలహుసేని కౌలు పొలంలో "ఎ" గ్రేడ్ మోడల్ మొక్కజొన్న,బార్డర్ గ్రాప్ కంది,అంతర్ పంటగా అలసంద, సద్దలు, రాగులు, కూరగాయల పంటలో మట్టికాయ, బీరకాయ పంటల విధానం గురించి , అదేవిదంగా నవ ధాన్యాల సాగులో 30 రకాల పంట సాగును నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కార్యాలయం నుండి అడిషనల్ ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలాం, ఎన్ఎఫ్ఏ రవీంద్ర ఆచారి, మౌనిక, ఎం.టి విజయ భాస్కర్ పరిశీలించారు.అనంతరం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన లేక అధిక పెట్టుబడులు పెట్టి పంటలు సాగు లో సరైన రీతిలో దిగుబడులు రాకపోవడంతో రైతులు భారీగా నష్టపోతున్నారని తెలిపారు. అందుకోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు అడుగులు వేస్తున్నారని , రైతాంగం లాభసాటి వ్యవసాయం చేయాలన్న దృడ సంకల్పంతో , ప్రకృతి వ్యవసాయం ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైన రైతులు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో మొక్క జొన్న, కంది, సద్దలు, రాగులు వంటి 30 రకాల విత్తనాల పంటసాగు చేసి లాభసాటి గా ఆదాయం పొందాలని సూచించారు.

# రసాయనిక ఎరువుల వినియోగంలో రైతులు 11 శాతం వాటి వాడకం తగ్గించే దిశగా రైతులలో చైతన్యం తీసుకురావాలి

### -పోస్టర్ -గోడ పత్రిక ఆవిష్కర ణ లో డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు వెల్లడి.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 17 (రిపబ్లిక్ న్యూస్)**
మూలాలకు తిరిగి వెళ్ళాలి – రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రియ పద్ధతులను కొంతమేర పాక్షికంగా ప్రవేశపెట్టడం. సేంద్రియ విధానాల ద్వారా పంటల సాగుకు తిరిగి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా లక్ష్య సాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించిన వ్యవసాయ శాఖ పొలంపిలుస్తోంది కార్యక్రమము ద్వారా ముమ్మర ప్రచార కార్యక్రమంది. 17/07/2025 గురువారం నాడు రాష్ట్ర వ్యవసాయ సంచాలకుల కార్యాలయం లో రసాయనిక ఎరువుల వినియోగంను తగ్గించే ప్రత్యామ్నాయ పద్ధతులను,వాటి ప్రయోజనాలను తెలిపే గోడ పత్రికను డిల్లీ రావు ఆవిష్కరించారు .

ఆ సందర్భంగా డిల్లీ రావు మాట్లాడుతూ రాష్ట్రములో సాలీనా 36.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారని వాటి వినియోగంలో 4 లక్షల మెట్రిక్ టన్నులను అనగా 11 శాతం మేర తగ్గించేలా తీవ్ర కృషి చెయ్యాలని తద్వారా వినియోగాన్ని 32.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖను ఆదేశించారని తెలిపారు .

ఆ లక్ష్యాన్ని సాధించేదిశగా కార్యాచరణను తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఒక లక్ష మెట్రిక్ టన్నులను, వివిధ రకాల సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్ట్, పశువుల ఎరువు, పచ్చి రొట్ట ఎరువులు తదితర వాటిని నేలకు అందించడం ద్వారా మరొక లక్షన్నర టన్నులను తగ్గించే ప్రత్యామ్నాయ అంశమని జీవన ఎరువులైన నైట్రోబాక్టీరియా, ఫాస్ఫో బాక్టీరియా, వేప పిండి, నూతనముగా ప్రవేశపెట్టిన నానో ఎరువులైన నానో యూరియా, నానో డిఏపి తదితరములను వాడి, రసాయనిక ఎరువుల వినియోగంలో చాలా సులభముగా 11 శాతం మేర తగ్గించవచ్చని, తద్వారా లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు
రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించ కుండా విచక్షణ రహితముగా ముఖ్యముగా నత్రజని సంబంధిత ఎరువు అయిన యూరియాను వరి, మొక్కజొన్న పంటలలో ఎక్కువగా వాడకం వల్ల పైర్లలో మెత్త దనం, సున్నితత్వం పెరిగి తెగుళ్ళు, పురుగులు ఎక్కువగా ఆశించి పంటలను దెబ్బతీస్తున్నా యని తెలిపారు . లక్ష్యాన్ని సాధించే దిశగా రసాయనిక ఎరువులకు కొంతమేర ప్రత్యమ్మయ పద్ధతులను వాడటం వల్ల ప్రయోజనాలను కర పత్రాలు, గోడ పత్రికలు, వివిధ ప్రచార సాధనాల ద్వారా, పొలంపిలుస్తోంది కార్యక్రమాల ద్వారా రైతులలో మరింత అవగాహన పెంచేలా కృషి చేస్తున్నామని తెలిపారు . గడచిన గత కొన్నేళ్లుగా ఈ అంశం ప్రచారం జరిపినప్పటికీ, ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రణాళిక బద్ధముగా కార్యాచరణను రూపొందించుకుని, శాస్త్రీయముగ, పరిశోధనా ఫలితాలతో రైతుల ముంగిటకు వెళ్తున్నట్లు తెలిపారు.

సేంద్రీయ పదార్థం నేలలకు అందడం ద్వారా ప్రయోజనాలను తెలుపుతూ భూమిలో సేంద్రీయ పదార్థం పెరుగుతుందని తద్వారా
భూమి గుల్లబారి నీటిని నిల్వ చేసుకుని, పట్టి ఉంచుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు నేలలో సూక్ష్మ జీవులు బాగా వృద్ధి చెంది మొక్కలకు కావలసిన ఎంజైములు, హార్మోన్లులను అందిచడము ద్వారా పంటలకు అందిస్తున్న ఎరువులు అందుబాటు రూపంలోకి మారి మొక్కలకు త్వరగా అందుతాయని తెలిపారు
సూక్ష్మ పోషక పదార్థాల లోపాలు రాకుండా ఉంటాయి. భూసారం మెరుగుపడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయని తెలిపారు.

చివరగా మాట్లాడుతూ రాష్ట్రములో ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో ఉన్న దృష్ట్యా అన్ని తరగతుల క్షేత్ర స్థాయి వ్యవసాయ అధికారులు ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష, నిర్దేశిత లక్ష్యమైన 11 శాతం మేర రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించే దిశగా రైతులలో చైతన్యం తీసుకు రావాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు వి వి విజయలక్ష్మి, ఆత్మా డైరెక్టర్ ప్రసాద్, సంయుక్త సంచాలకులు ఎరువులు కృపదాస్, ఉప సంచాలకులు జీ వేంకటేశ్వర రావు,స్వర్ణ విజయ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్

### రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ



**న్యూఢిల్లీ,జులై 17 (రిపబ్లిక్ న్యూస్ ) :** కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

## పారిశుద్ధ్య నిర్వహణలో

# పర్యవేక్షక సిబ్బందే కీలకం

- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- వారంలోగా పారిశుద్ధ్యం మెరుగుపరచాలి
- వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి
- 4 రోజుల్లో ట్రేడ్ బకాయిలను వసూలు చేయాలి
- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ ఆదేశం





**కర్నూలు ప్రతినిధి జులై 17(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని అందించడంలో పర్యవేక్షక సిబ్బందిదే కీలక పాత్ర అని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య విభాగ పర్యవేక్షక సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యం బాగుండాలంటే పారిశుద్ధ్యం సక్రమంగా ఉండాలని, అదేవిధంగా ప్రజల సహకారం కూడా అంతే అవసరమని పేర్కొన్నారు. వారంలోగా పారిశుద్ధ్యాన్ని గాడిలో పెట్టాలని, పర్యవేక్షక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పారిశుద్ధ్యం లోపిస్తే ఇకపై సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారానికి ఒకసారి ప్రతి డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాల్సిందేనని, కార్మికులు యూనిఫాం ధరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాణిజ్య దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి ఉండేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, నాలుగు రోజుల్లో బకాయిలను పూర్తి స్థాయిలో రాబట్టాలని ఆదేశించారు. మొండి బకాయిదారులపై అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడొద్దని స్పష్టం చేశారు. త్వరితగతిన బకాయిలను వసూలు చేయడానికి ఆయా సచివాలయంలోని సహచర సెక్రటరీల సహకారం తీసుకోవాలని, బృందంగా ఏర్పడి 4 రోజుల్లో బకాయిల వసూళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు.

**అన్న క్యాంటీన్లలో ఆహారం రుచికరంగా ఉండాలి**
నగర పరిధిలో ఉన్న 5 అన్న క్యాంటీన్లలో మూడు పూటలా ఆహారం రుచికరంగా ఉండాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని కమిషనర్ పి.విశ్వనాథ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం ఆయన సెట్కూరు కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను, అలాగే కృష్ణ నగర్, కల్లూరు, బిర్లా కాంపౌండ్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని, సమన్వయంతో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని సమిష్టిగా నిర్వహించాలి





**కర్నూలు, ప్రతినిధి జూలై 17 రిపబ్లిక్ న్యూస్:** కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్యక్షతన అలూరు అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం ఈ రోజు తేది 17.07.2025న సాయంత్రం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు కర్నూలు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు, ఎం.పి శ్రీ బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.సి శ్రీ బి.టి.నాయుడు, అలూరు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు శ్రీ పూల నాగరాజు లు ముఖ్యులుగా హాజరుకావడమైనది. సమావేశంలో వీరు మాట్లాడుతూ సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమం మరింత ముమ్మరంగా సమిష్టిగా నిర్వహించాలని సూచించడం జరిగింది. కార్యక్రమానికి 2024 అలూరు నియోజకవర్గం పార్టీ అభ్యర్థి బి.వీరభద్ర గౌడ్, రాష్ట్ర వాల్మీకి సంక్షేమ , డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నియోజకవర్గం పార్టీ ముఖ్య నాయకులు వైకుంటం జ్యోతి, వైకుంటం శివ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్ (ఆలూరు), విజయ భాస్కర్ గౌడ్ (దేవనకొండ), గుమ్మనూరు సుధాకర్ (హాలహర్వి), పరమా రెడ్డి (ఆస్పరి), టి.టిప్పయ్య (హొళగుంద), క్లస్టర్ ఇంచార్జీలు జి.వీరేష్ (క్లస్టర్ 2) ప్రహలాద రెడ్డి (క్లస్టర్ 3), ఐ.మీనాక్షి నాయుడు (క్లస్టర్ 4), సి.ఎస్.నారాయణ రెడ్డి (క్లస్టర్ 5), రాజశేఖర్ (క్లస్టర్ 6), పి.వెంకటేశ్వర చౌదరి (క్లస్టర్ 7), కె.నర్సి రెడ్డి (క్లస్టర్ 8), బి.పెద్ద రంగన్న (క్లస్టర్ 9) మొదలగు వారు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిసిన ఎంపీ నాగరాజు



**కర్నూల్ ప్రతినిధి జూలై 17(రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీ నీవా కాలువకు నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొనేందుకు కర్నూలు నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ కి వచ్చిన మంత్రిని కలిసిన ఎంపీ, జిల్లాలోని నీటి ప్రాజెక్టుల పై చర్చించారు.. ఆనంతరం జిల్లా సమస్యల పై వినతి పత్రం సమర్పించారు...

## రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసిన కర్నూలు జిల్లా ఎస్పీ



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 17,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కర్నూల్ ఓర్వకల్ ఎయిర్పోర్ట్ కు చేరుకున్నారు, నంద్యాల జిల్లా మల్యాల వద్ద హెచ్ఎన్ ఎస్ ఎస్ నుండి నీటిని విడుదల చేసై కార్యక్రమంలో పాల్గొన్నందుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు

## జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# ఒకే రోజు ఇద్దరు మహిళల సుఖ ప్రసవం

### -తల్లులు, బిడ్డలు క్షేమం:-డాక్టర్ సభా



**జుపాడుబంగ్లా జూలై 17 రిపబ్లిక్ న్యూస్:-** జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలు చాలా తేలికగా చక్కగా చేయడం, మొదలు పెట్టామని డాక్టర్ సభ అన్నారు. అంతేకాకుండా
తల్లికి సాధారణ కాన్పు వలన తల్లికి క్షేమం బిడ్డకు రక్ష.తల్లి బిడ్డల సంక్షేమం మన ప్రధాన ధ్యేయం అని ప్రతి ఒక్కరూ సాధారణ ప్రసవాలని ప్రోత్సహించాలనీ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం 15 శాతం సిజేరియన్లు అవసరమవుతాయనీ, మరియు కొన్ని ఆసుపత్రులలో 50–70 శాతం ఆపరేషన్లు జరుగుతున్నాయి. చాలా మంది వైద్యులు శుభ సమయాల్లో పిల్లలను ప్రసవించాలని మరియు నొప్పి లేకుండా ఆపరేషన్లు చేయాలని అడుగుతున్నారు. మొదటి డెలివరీ జరిగితే, రెండవ డెలివరీకి కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. దీనిని గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తున్నాయనీ, పేదలు ఎక్కువగా జూపాడుబంగ్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారన్నారు. ఇక్కడి వైద్యులు మరియు పర్యవేక్షకులు ఒకే రోజు రెండు సాధారణ ప్రసవాలు చేయడానికి (మంగళవారం రాత్రి) చొరవ తీసుకున్నారు. తరిగోపుల గ్రామానికి చెందిన మహాలక్ష్మి ఒక అబ్బాయికి, జూపాడుబంగ్లాకు చెందిన గౌతమి ఒక అమ్మాయికి జన్మనిచ్చింది. తల్లులు మరియు వారి పిల్లలు, ఇద్దరూ కూడా ఆరోగ్యంగా ఉన్నారనీ,నవజాత శిశువులకు టీకాలు కూడా వేయించామన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యశాల డాక్టర్– గంగాధర్, డాక్టర్–సభా లు మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్.వెంకటరమణ సూచనల మేరకు జూపాడుబంగ్లా పిహెచ్‌సికి వచ్చే గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. సాధారణ ప్రసవాల ద్వారా తల్లికి శిశువు మరణాల రేటు తగ్గుతుందనీ, తల్లి డెలివరీ అయిన వెంటనే మెలకువగా ఉంటుంది. గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు వారిని శారీరకంగా మరియు మానసికంగా సిద్ధం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు చిన్న చూపు ఉంటుందని, వాటికి దూరంగా ఉండాలని వారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని వారు అన్నారు. ప్రజలు తమ అపోహలను వదులుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేయించుకుంటే, తల్లులు మరియు పిల్లలు మంచి ఆరోగ్యంతో పాటు ఉచిత వైద్య సేవలను పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో ప్రసవించిన మహిళలు మాట్లాడుతూ, వైద్యులు సాధారణ ప్రసవాలు చేస్తామని చెప్పినప్పుడు తాము మొదట్లో భయపడినట్లు అన్నారు. కానీ డాక్టర్ సభా మరియు నర్సులు అనేక సూచనలు ఇచ్చారు. ప్రసవ బాధను ఎలా ఎదుర్కోవాలో వారు ఆమెకు తెలియజేసి,తగు సూచనలు ఇచ్చి ప్రసవం సజావుగా నిర్వహించారు ఈ సందర్భంగా ఇద్దరు మహిళల ప్రసవానికి సహకరించిన డాక్టర్ సభా, వైద్య సిబ్బంది నరసింహులు హరిప్రియ, వెంకట రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు ప్రభావతి, అనూషలకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చక్రలో ఆసుపత్రి వైద్యుల

# నిర్లక్ష్యంతో మహిళా మృతి

- ఆసుపత్రిపై దాడి చేసిన బంధువులు
- ఫర్నిచర్,అద్దాలు ధ్వంసం
- భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు
- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 17)**
కర్నూలు నగరం,కల్లూరు చెన్నమ్మ సర్కిల్,శ్రీచక్ర ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వల్ల మహిళా మృతి చెందిన ఘటన జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం మహిళా కుటుంబ సభ్యులు ఆసుపత్రిపై దాడి చేశారం. రాళ్ళు, కర్రలతో అద్దాలు,ఫర్నిచర్ పగులగొట్టడంతో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం తెలుసుకున్న నాల్గవ పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మహిళ కుటుంబ సభ్యులకు సర్దిచెప్పేందుకు ప్రయత్నం చేశారు. దాడికి పాల్పడిన వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. బాధితుల వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లా,పామిడి మండలంకు చెందిన వడ్ల పోతులూరి ఆచారి,వడ్ల శారదమ్మలు కుమార్తె వడ్ల అనిత 20 సవ వయసు గత 14నెలల కిందట కర్నూలు జిల్లా,కల్లూరు ఎస్టేట్ కు చెందిన నాగ ప్రసాద్ కు ఇచ్చి వివాహంజరిపించారు. అయితే ఈ నెల 15వ తేదీన అనితకు జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం శ్రీచక్ర ఆసుపత్రిలో చేర్పించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చికిత్స అందించిన వైద్యులు అనితను సాయంత్రం డిశ్చార్జ్ చేశారు. చికిత్సలో భాగంగా ఆసుపత్రి వైద్యులు రాసిన మందులు కొనుగోలు చేసి ఆమెను ఇంటికి తీసుకెళ్లారు. ఆసుపత్రి నుండి తీసుకెళ్లిన మందులు ఉపయోగించింది. దీంతో ఒక్క సారిగా ఆరోగ్యం విషమించింది కంగారుపడిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మరల 16వ తేదీ రాత్రి సమయంలో శ్రీచక్ర ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు చికిత్స అందించకుండా నిర్లక్ష్యం వహించడం, కనీసం ప్రాథమిక పరీక్షలు సైతం చేయకపోవడం,బాధిత మహిళను ఆసుపత్రి బయటే ఉంచి ఇబ్బందులకు గురిచేశారని చెప్పారు. అంతేకాకుండా తమ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న ఓపి పత్రం తీసుకురావాలని భర్తను ఒత్తిడి చేశారు. ఈ నేపథ్యంలో భర్త ఇంటికి వెళ్లి ఓపి తీసుకువచ్చేలోపు అనిత మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. చికిత్స కోసం వచ్చిన మహిళా పట్ల ఆసుపత్రి వైద్యులు తీరు
దుర్మార్గం అన్నారు. సాధారణ జ్వరంతో ఎలా చనిపోతారని ప్రశ్నించారు. గతంలో కూడా తమ బంధువుల అమ్మాయికి గర్భసంచి చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే రూ.70వేలు వసూల్ చేసిన కూడా మహిళకు సరైన చికిత్స అందించకపోవడంతో అప్పుడు కూడా అమ్మాయి మృతి చెందడం జరిగింది అని తెలియచేశారు. రోగుల పట్ల శ్రీచక్ర ఆసుపత్రి నిర్లక్ష్య ధోరణిపై పూర్తి విచారణ జరిపించి,తమకు న్యాయం చేయాలనీ కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. అనిత భర్త నాగప్రసాద్ పిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ కేసులో పోస్ట్ మార్టం నివేదికపై న్యాయం ఆధారపడి ఉంది. జరిగిన ఘటనపై మీడియా బృందం ఆసుపత్రి అధికారులను వివరణ కోరగా సరైన స్పందన లేకపోవడంతో అనిత మృతి పట్ల అనేక అనుమానాలకు తావిస్తున్నాయి.

## సంక్షేమ పథకాలు అందాయన్న ఆనందం ప్రతి గడపలోనూ కనిపిస్తోంది

### నసనకోట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతామన్న ఎమ్మెల్యే



**అనంతపురం, రాప్తాడు, జులై 17 ( రిపబ్లిక్ న్యూస్ )**
కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో తాము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ గంగంపల్లి గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటి వద్ద ఎమ్మెల్యే సునీతను ఆప్యాయంగా పలుకరిస్తూ తమ అభిమానాన్ని చూపారు. సంక్షేమ పథకాల విషయంలో అంతటా సంతృప్తి కనిపించింది. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. బీసీ కాలనీలో 20లక్షలతో 4సీసీ రోడ్లు, విద్యుత్ పోల్స్, లైన్లు ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యాలు వంటి వాటి గురించి ప్రస్తావించారు. ఇటీవల నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలపై గ్రామస్థులు సంతోషంగా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ ఉత్సవాల నేపథ్యంలో 1కోటి నిధులతో సిసి రోడ్లు, మెట్లు, రైలింగ్, గ్రానైట్ వేసిన విషయాన్ని స్థానికంగా గ్రామ పెద్దలు ప్రత్యేకంగా ప్రస్తావించారు. కేవలం గంగంపల్లిని మాత్రమే కాకుండా నసనకోట పంచాయతీని నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. త్వరలో 15ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంబిస్తామన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి మొక్కను సంరక్షించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు రైతులకు, మహిళలకు వివిధ రూపాల్లో పెద్ద ఎత్తున రుణాలు, ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు చెప్పారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com